## క్లుప్తంగా

### విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**వేములవాడరూరల్:** మండలంలోని నూకలమ్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీచేశారు. సోలార్ రిలీఫ్ కంపెనీకి చెందిన అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు 300 మందికి దుప్పట్లు అందించినట్లు సర్పంచ్ పెండ్యాల తిరుపతి తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ బొడ్డు శంకరవ్వ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ శంకర్, అంజనీకుమార్, హెచ్‌ఎం, గ్రామస్తులు ఉన్నారు.

### ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

**తంగళ్లపల్లి:** తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలోఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రకథ కళా రూపంలో బ్యాంకుసేవలు, డబ్బులపొదుపు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బ్యాంకుమేనేజర్ దేవేందర్‌రావు, ఫీల్డ్‌ఆఫీసర్ యశ్వంత్‌రావు, హెచ్‌ఎం బండి ఉపేందర్, పద్మావతి, టీచర్లు తిరుపతి, గంగాభవాని, విద్యార్థులు ఉన్నారు.

### మహిళల కోలాటం



**ఎల్లారెడ్డిపేట:** మండలకేంద్రానికి చెందిన జై వాసవీ సేవాసమితి మహిళా సంఘం సభ్యులు శనివారం కామారెడ్డి జిల్లా చుక్కాపూర్‌లోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక భజన, కోలాటాలతో అలరించారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సాధన, లావణ్య, విజయ, స్వప్న, సునీత, భూలక్ష్మి, జ్యోతి, రాధిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

### బోధకాలు వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

**వీర్నపల్లి:** మండలకేంద్రంలో బోధకాలు వ్యాధిగ్రస్తులకు ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బోయిని రవి శనివారం ఐదురకాల వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కోనరావుపేట:** మండలంలోని నాగారంలో ఆయిల్‌పామ్ సాగుపై ఏవో వెంకట్రామమ్మ అవగాహన కల్పించారు.ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలుంటాయన్నారు. అన్ని గ్రామాల రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టిసారించాలన్నారు. సర్పంచ్ బాస లావణ్య, ఏఈవో నరేశ్, కార్యదర్శి అఫ్సానా,వార్డుసభ్యులు ఎల్లం, రైతు సంఘం నాయకులు నాగభూషణం, భాస్కర్ రావు, తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ సేవలకు ప్రశంసలు



ప్రశంసా పత్రాలు అందిస్తున్న లయన్స్ గవర్నర్

**రుద్రంగి:** మండలంలో లయన్స్‌క్లబ్ సేవలను పరిశీలించేందుకు, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశానికి 320జీ జిల్లా లయన్స్‌క్లబ్ గవర్నర్ నారాయణరెడ్డిరుద్రంగి మండలానికి వచ్చారు రుద్రంగి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల రికార్డులను పరిశీలించి లయన్స్ సభ్యులకు ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ ఏనుగుర్తి రమేశ్, జోన్ చైర్మన్ నంది కిషన్, జిల్లా అడిషనల్ సెక్రటరీ తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, రుద్రంగి అధ్యక్షుడు కర్ణ వత్సుల దేవేందర్, సెక్రటరీ హిరోజీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జానపదం...ప్రాణప్రదమై

- పాటలతో పల్లవిస్తున్న జీవితాలు
- పల్లెపాటలకు ప్రాణంపోస్తున్న యువతీ యువకులు
- పాటలతో పాటు నటనలో ప్రావీణ్యం



సండే స్పెషల్

**సిరిసిల్లఅర్బన్:** జాన పదాలు..స్వచ్ఛమైన గ్రామీణ ప్రజల జీవన ప్రతీకలు. కల్మశం లేని పల్లెవాసుల ఆచార వ్యవహారాలు, సంప్రదాలయాలను ప్రతిబింబించే రాగ సుమాలు. లయజ్ఞానంతో పని లేకున్నా జనజీవనాన్ని ఓలలాడించే రస గుళికలు జానపదాలు. పని సంస్కృతే పరమావధిగా భావించే పల్లెప్రజలు తాము పడుతున్న శ్రమలో అలసటను మరిచి అలవోకగా ఆలపించే జన పదాలే.. జానపదాలుగా మారి స్థిరపడ్డాయి. టెలివిజన్, సోషల్‌మీడియా వంటి ఆధునిక హంగులు ఎన్నిఉన్నా జానపదాలకు ఇప్పటికీ తరగని ఆదరణ కనిపిస్తూనే ఉంది. పండుగలైనా..పబ్బాలైన జానపదాలు అంటేనే ఆ ఉత్సాహమే వేరేలా ఉటుంది.

### పాటే ప్రాణంగా.. ఉపాధి మార్గంగా..

పసితనం నుంచే పాటల్ని పాడే అభిరుచిని పెంచుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సాధిస్తున్నారు. తమకు ఇష్టమైన పాటలనే ఉపాధి మార్గంగా ఎంచుకుని సాధన చేస్తున్నారు. మనసుకి నచ్చిన పనినే సాధన చేస్తే మరింతగా రాణిస్తారనే నానుడికి నిదర్శనాలు వాళ్ల జీవితాలు. రెక్కల కష్టంపై ఆధారపడితే తప్ప గడవని దిగువ మధ్యతరగతి బతుకులు. పలువురు యువతీ యువకులు తమ గానంతో పాటల ప్రయాణాన్ని సాగిస్తూ గమ్యాన్ని వెతుక్కుంటున్నారు. జన రంజకంగా సాగిపోయే జానపదాల ఆలాపనే అభిరుచిగా ఒక్కో అడుగు వేస్తున్నారు. పాటలే కాకుండా నటనలో ఉత్తమంగా నటిస్తూ యూట్యూబ్ స్టార్లుగా పేరుపొందుతున్నారు.

### సింగర్ శిరీష



ఏమె పిల్లా అన్నపుడల్లా... గుచ్చే పూలబాణాలు..అనే పాటతో ప్రజల గుండెల్లో చోటు దక్కించుకున్న శిరీషది సిరిసిల్లలోని బీవైనగర్. నాన్న అశోక్ ఆర్‌ఎంపీ వైద్యుడు. చిన్నతనంలో సరదాగా పాడిన పాటలు ఇప్పుడు ఉపాధిమార్గమైంది. శిరీష తండ్రి ప్రోత్సాహంతో 2018లో జానపద పాటల ప్రపంచంలోకి అడుగుపెట్టింది. అప్పటి నుంచి పాటల ప్రయాణంలో దూసుకెళ్తోంది. దాదాపు 800పైచిలుకు పాటలు పాడి జనహృదయాల్లో నిలిచిపోయింది. పలు టీవీ షోల్లో పాల్గొని తన గాత్రంతో పలువురి మన్ననలు పొంది తనకంటూ ప్రత్యేకతను చాటుకుంది.

### సింగర్ లావణ్య



సిన్నదోర బంగ్లమీద సిన్నదోర బంగ్లమీద... సిటీ కొట్టకురో అనేపాట యూట్యూబ్‌లో ఓ ఊపు ఊపింది. ఈ పాట మ్రోగని ఫోన్ లేదంటే అతిశయోక్తి లేదు. లావణ్యది సిద్దిపేట జిల్లా రామునిపట్ల గ్రామం. ప్రస్తుతం సిరిసిల్లలోనే నివసిస్తున్నారు. చిన్నతనంలో వాళ్ల నాన్నపాడిన పాటలు ఆమెకు ఆయువు పట్టుగా మారాయి. దీంతో పాఠశాల స్థాయి నుంచి జానపద పాటలు పాడడం అలవాటుగా మార్చుకుని ప్రస్తుతం జానపద గాయకురాలిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సంగీత కళాకారులు జీఎల్. నాందేవ్ ఆధ్వర్యంలో పాడిన బుద్ది గల్ల లాగే పాట ఆమెకు గుర్తింపు తెచ్చింది. అప్పటి నుంచి వెనకడుగు వేయకుండా వందల సంఖ్యలో పాటలు పాడి జానపద శ్రోతలను ఆకట్టుకుంటుంది. నాయిదోర, జిమ్మెదారి కొయిల, సిట్టసిట్ట ఎండకొట్టే, అయ్యో రామా రామా బలి అనే పాటలు మరింత గుర్తింపు తెచ్చాయి. లావణ్య భర్త రాంసాగర్ లక్ష్మణ్ కూడా సింగరే. ఇద్దరు కలిసి ఎన్నోపాటలు పాడుతూ అవకాశాలను అందిపుచ్చుకుంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

### నక్క శ్రీకాంత్.. జానపద గాయకుడు



దచ్చన్న వారి ఇంట్లో ధనమున్నాదని, ధనము చూసి నన్నుధార పోసినవా అనే పాట ఇప్పటికీ మార్మోగుతోంది. శ్రీకాంత్‌ది సిరిసిల్లలోని బోనాల గ్రామం. శ్రీకాంత్ తల్లిపేరు లక్ష్మి పల్లెపాటలు పాడడంలో దిట్ట. ఆమెనుంచి నేర్చుకున్న పాటలే నేడు అతడిని జానపదం వైపు నడిపించి నేడు ఉన్నతస్థాయికి తీసుకొచ్చాయి. 7వ తరగతి నుంచి ప్రారంభమైన పాటల ప్రయాణంలో ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సాగిపోతున్నాడు. సంగీత దర్శకుడు జీఎల్. నాందేవ్, వంతడపుల గణేశ్, పలువురు సీనియర్లు అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని పాటలు పాడడమే ఉపాధిగా మార్చుకున్నాడు. దేశభక్తి, భక్తిగీతాలు, జానపద పాటలతో పాటు నటనలో మరింత ప్రావీణ్యం పొందుతూ రాణిస్తున్నాడు.

### రైతు రుణమాఫీ చేయాలి

**ఇల్లంతకుంట:** సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ చేయలేదని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బత్తిని స్వామి పేర్కొన్నారు. రూ.లక్షలోపు రుణాలన్ని మాఫీచేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

### నర్సరీల పరిశీలన

**ఇల్లంతకుంట:** మండలంలోని గాలిపల్లి, తాళ్లపల్లి గ్రామాల్లో ఉపాధిహామీలో ఏర్పాటుచేసిన హరిత నర్సరీలను శనివారం ఏపీఓ చంద్రయ్య పరిశీలించారు. ఈ ఏడాది హరితహారం కోసం మండలంలోని 33 గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటుచేసి 3.30 లక్షల మొక్కలు పెంచుతున్నామని, నర్సరీల్లో ప్రస్తుతం కవర్లలో మట్టి నింపుతున్నారన్నారు. మరో నాలుగైదు రోజుల్లో కవర్లలో విత్తనాలు వేస్తామన్నారు.

### సీసీరోడ్డు పనులు ప్రారంభం

**ఇల్లంతకుంట:** గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు అన్నారు. మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సహకారంతో నిధులు మంజూరుచేసి సీసీరోడ్డు చేపడుతున్నామన్నారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

### దివ్యాంగులకు ఇంటివద్దే శిక్షణ

**వేములవాడరూరల్:** వేములవాడ భవిత సెంటర్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ప్రతీ శనివారం వారి ఇంటికి వెళ్లి శిక్షణ ఇస్తున్నారు. ఇతర పనులపై అవగాహన కల్పిస్తున్నారు. పట్టణంలోని శాస్త్రీనగర్‌కు చెందిన రేణుక, అజయ్‌బాబు కూతురు లోకేశ్వరి ఇంటివద్దకు వెళ్లి శిక్షణ అందించారు. ఇందులో సెక్టోరియల్ అధికారి విద్యాసాగర్, భవిత సెంటర్ నిర్వాహకురాలు జయలక్ష్మి పాల్గొన్నారు.

### డైనింగ్‌హాల్ నిర్మాణానికి భూమిపూజ

**ముస్తాబాద్:** మండలంలోని ఆవునూర్ జెడ్పీ పాఠశాలలో డైనింగ్‌హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు సర్పంచ్ కల్యాణి తెలిపారు. మన ఊరు మన బడిలో భాగంగా జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.14 లక్షలతో 200 మందికి సరిపడే భోజనశాల, రూ.8లక్షలతో మైనర్ రిపేర్లు చేస్తున్నామని ఎంపీటీసీ లలిత, హెచ్‌ఎంలు రాజు, యాదగిరి పాల్గొన్నారు.

# వైద్యఖర్చులకు దాతల ఆర్థికసాయం



అఖిలకు చెక్కు అందిస్తున్న పాఠశాల సిబ్బంది



ఆర్థికసాయం అందిస్తున్న రమేశ్

**వేములవాడ:** మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన బద్దెనపూడి లక్ష్మి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్సపొందుతోంది. ఆమె ఆపరేషన్‌కు రూ. 8 లక్షలు ఖర్చు అవుతుందని, పేదరికంలో ఉన్న తమ ను ఆదుకోవాలని లక్ష్మి కుమారుడు రాకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతోస్పందించిన వాణీ విద్యాలయం సిబ్బంది రూ.23వేల నగదును లక్ష్మి కూతురు అఖిలకు అందించారు. కరస్పాండెంట్లు అనంతరెడ్డి, మహేశ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, మైవేములవాడ ట్రస్టుసభ్యులు ఉన్నారు.

**తంగళ్లపల్లి:** సామాజిక సేవకుడు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేశ్ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వ్యక్తికి శనివారం రూ.51వేలు ఆర్థికసాయం అందించి ఔన్నత్యం చాటుకున్నారు. తంగళ్లపల్లి మండలంచిన్నలింగాపూర్‌కు చెందిన గుర్రం పద్మారెడ్డి అనారోగ్యంతో కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతుండగా ఎంపీటీసీ బైరినేని రాముతో కలిసి పరామర్శించారు. రమేశ్, రాము, పి.రమేశ్, రవి తదితరులున్నారు.

**రుద్రంగి:** ఇటీవల చందుర్తి మండలం మూడపల్లిలో కారు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన గసికంటి దిలీప్‌కు వైద్యఖర్చుల నిమిత్తం రుద్రంగి మండల కేంద్రంలోని క్రాంతి యువజన సంఘం సభ్యులు రూ.5వేలు, ఆటో యూనియన్ సభ్యులు రూ.5వేలు, మొత్తం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. దాతలు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు. సాయం అందించే వారు గూగుల్ పే, ఫోన్‌పే నంబర్ 6300625662 గసికంటి దినేశ్ నంబర్‌కు నగదు పంపించాలని కోరారు. క్రాంతి యువజన సంక్షేమ సంఘం సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



చందుర్తి పోలీసుల అదుపులో నాయకులు

**తంగళ్లపల్లి/చందుర్తి:** పోలీస్ ఉద్యోగ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రగతి భవన్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపునివ్వడంతో.. హైదరాబాద్ తరలివెళ్తారనే అనుమానంతో తంగళ్లపల్లి, చందుర్తి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ యూత్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు చుక్కశేఖర్ మాట్లాడుతూ చిత్తశుద్ధిఉంటే పోలీస్ నియామకాల్లో 9 పాయింట్లు పరిణలోకి తీసుకొని నియామకాలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గొట్టే ప్రభాకర్, మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, చందుర్తి గ్రామ అధ్యక్షుడు దారం చంద్రం, చుక్క శేఖర్, అరెపల్లి బాలు తదితరులు ఉన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**కోనరావుపేట:** మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఎం.మనీషాకు సీఎం సహాయ నిధినుంచి మంజూరైన రూ. 19వేల చెక్కును సర్పంచ్ బాస లావణ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సైండ్ల నాగరాజు, వార్డు సభ్యులు ఎల్లం, బొమ్మెన కిషన్‌రావు, కార్యదర్శి అఫ్సానా పాల్గొన్నారు.

### దళితబంధు వర్తింపజేయాలి

**కోనరావుపేట:** మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరికీ దళితబంధుపథకం వర్తింపజేయాలని సీపీఐ మండలఅధ్యక్షుడు మల్యాల రాజేశ్ తహసీల్దార్ వినతిపత్రం అందించారు. బందెల జలేందర్, మ్యాదరి మధుకర్, మాట్ల దేవయ్య, మల్యాల యేసుమణి, దళితులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్‌కు పరామర్శ

**గంభీరావుపేట:** గంభీరావుపేట మాజీ సర్పంచ్ ఈరవేని శివయ్య సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పరామర్శించారు. కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. టీఆర్‌ఎస్‌జిల్లా అధ్యక్షుడు ఆగయ్య పరామర్శించారు.

### రైతులతో ఒప్పందాలు



ఒప్పంద పత్రం అందుకుంటున్న రైతులు

**సిరిసిల్ల:** జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుచేసిన రైతుల నుంచి గెలల కొనుగోలు ఒప్పందాలు ముందే చేస్తున్నామని అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లాలోని పలువురు రైతులు శనివారం అదనపు కలెక్టర్ సమక్షంలో జిల్లా ఉద్యానఅధికారులు ప్రీయూనిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఆయిల్‌పామ్ పంట సాగుచేసి దీర్ఘకాలికంగా ఆదాయం పొందాలని సూచించారు. ఉద్యానవనశాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### సంచార జీవులకు రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత



సామగ్రి అందిస్తున్న ప్రతినిధులు

**ముస్తాబాద్:** న్యూఇయర్ వేళ.. సంచార జీవులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేయూతనందించింది. ముస్తాబాద్ మండలం మోహినికుంటలో 30 నిరుపేద కుటుంబాలకు వంట పాత్రలు, టార్పాలిన్లు, హైజీన్ కిట్లు శనివారం పంపిణీ చేసినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సిరిసిల్ల చైర్మన్ గుడ్ల రవి తెలిపారు. సంచార జీవులకు 5 ఎకరాల్లో ఒకేచోట కాలనీ నిర్మించిన గోపాల్‌రావును అభినందించారు. రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోపాల్‌రావు, సర్పంచ్ వనజ, ఉపసర్పంచ్ సంధ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సొసైటీ వైస్‌చైర్మన్ బి.శివప్రసాద్, కోశాధికారి టి.శివప్రసాద్, సతీశ్, పానాటి శ్రీనివాస్, పరిదిపేట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

**ఎల్లారెడ్డిపేట:** న్యూఇయర్ వేడుకల సందర్భంగా రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్సై శేఖర్ శనివారం అన్నారు. డిసెంబర్ 31 రాత్రి ప్రజలు ఇళ్లలోనే న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలిస్తే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, డీజే సౌండ్స్‌తో ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. రాత్రివేళల్లో ఓవర్ స్పీడ్ డ్రైవ్ చేస్తే స్పీడ్ గన్‌తో ఫైన్ వేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.

### అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

**కోనరావుపేట:** హిందూ దేవుళ్లు, హిందూ మతంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేశ్‌పై కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదుచేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన నరేశ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సై రమాకాంత్‌కు ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో గొట్టె రామచంద్రం, బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, జవ్వాజి తిరుపతి, చల్ల జితేందర్, మిర్యాల్‌కార్ బాలాజీ, ఒగ్గు ప్రభాకర్, నాగరాజు, ఎల్లయ్య ఉన్నారు.

**మత విద్వేషాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**బోయినపల్లి:** మండలంలోని దుండ్రపల్లికి చెందిన సాగర్ అనే వ్యక్తి హిందూ దేవుళ్ల గురించి సోషల్‌మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అతనిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతిసేలా మట్లాడిన అతనిపై కేసు నమోదు చేయాలని కోరారు. అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేశ్‌పై కేసు నమోదుచేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు ఉదారి నర్సింహాచారి, మెరుపుల గంగాధర్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, బోగోజి గంగాధర్‌చారి, గంగిపెల్లి స్వామి, కన్నం రాజు, అనీల్ తదితరులు ఉన్నారు.

# న్యూఇయర్ వేడుకలు



మర్రిగడ్డ పాఠశాలలో కేక్ కట్‌చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**వేములవాడరూరల్/రుద్రంగి/చందుర్తి:** జిల్లావ్యాప్తంగా న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో, వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలోని భవిత సెంటర్‌లో వేడుకలు నిర్వహించారు.